క్లుప్తంగా

విద్యుదాఘాతంతో మేకలు మృతి



గార్ల: మండలంలోని సత్యనారాయణపురం సబ్‌స్టేషన్‌లో మేతకు వెళ్లిన 5 మేకలు ప్రమాదవశాత్తు విద్యాదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాయి. సత్యనారాయణపురం పంచాయతీ సంతూలాల్‌పోడ్ తండాకు చెందిన రైతు రాధాకృష్ణ మేకలను మేపుతుండగా విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాయి. మృతిచెందిన మేకలకు నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్ అధికారులను వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై విద్యుత్ ఏఈ మహేంద్రబాబును సాక్షి వివరణ కోరగా సబ్‌స్టేషన్ నిర్మించారు కాని నేటికీ ప్రారంభించలేదన్నారు. కాంట్రాక్టర్ తమకు ఇంతవరకు సబ్‌స్టేషన్‌ను అప్పగించ లేదన్నారు. మేకల మృతికి తమశాఖకు ఎలాంటి సంబంధం లేదని ఏఈ చెప్పడం గమనార్హం.

పేదలందరికీ కంటి పరీక్షలు

చిన్నగూడూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిరుపేదలందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ పద్మ అన్నారు. మండలంలోని మంగోరిగూడెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కంటి చూపు లోపం ఉన్న వారు శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, పంచాయతీ కార్యదర్శి అజీమ్, వైద్యాధికారి ప్రవీణ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

బయ్యారం: ఆదివాసీ ఇటుకబట్టీల యాజమాన్య మండల నూతన కమిటీ ఎన్నిక గురువారం మండలంలోని నామాలపాడులో నిర్వహించారు. అధ్యక్షుడిగా తుర్సం సర్వేష్‌బాబు, గౌరవ అధ్యక్షుడిగా రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా శేషగిరి, సలహాదారులుగా ప్రకాష్, సురేందర్, వీరభద్రమ్మ తదితరులతో కమిటీని ఎన్నుకున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి


మరిపెడ రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఐనాల వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తేజావత్ అభినాయక్, ఐనాల పరశురాములు డిమాండ్ చేశారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఐనాల వెంకన్న (50) అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఈ సందర్భంగా వారు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మధు, మహేష్, కృష్ణ, మంజు, దుడపాక ఉపేందర్, కిరణ్, నవీన్, శ్రీకాంత్, ఉపేంద్ర పాల్గొన్నారు.

సీమంతం, అన్నప్రాసన



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించుకుని మానుకోట మాతా శిశు మాసోత్సవాల్లో భాగంగా గర్భిణుకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోట శోభారాణి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, చిన్నారులు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తోందని వివరించారు. చిరుధాన్యాల ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్‌వైజర్ రమణ, ఏఎస్ఎం కుమారిదేవి, అంగన్‌వాడీ టీచర్లు లలిత, సుమతి, విజయలక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ



గార్ల: గార్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, క్లబ్ మండల అధ్యక్షుడు తుసగర్ విజయ్, కమల్ అగర్వాల్, విమల్‌జైన్, లింగాల ఉమేష్, లచ్చు, అశోక్, హెచ్‌ఎం పుష్పకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్

స్వాతంత్ర్య పోరాటంలో అమరత్వం పొందిన భగత్ సింగ్ ఆదర్శప్రాయుడని పలువురు కొనియాడారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా దేశం కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



నెహ్రూసెంటర్: భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న భగత్ సింగ్‌స్టడీ సర్కిల్ అధ్యక్షుడు వీరారెడ్డి, సభ్యులు



మహబూబాబాద్ అర్బన్: ఎస్ఎఫ్ఐ నాయకులు



గార్ల: సీపీఎం నాయకుల కాగడాల ప్రదర్శన



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ బృందం



గూడూరు: మచ్చర్లలో..



మరిపెడ: విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో..



కురవి: సీరోలు మండలం కొత్తూరు పాఠశాలలో



మహబూబాబాద్ అర్బన్: భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దోలి సత్యనారాయణ



తొర్రూరు: మాట్లాడుతున్న రవీంద్ర



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న నవీన్‌రావు



డోర్నకల్: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సీపీఆర్‌పై అవగాహన అవసరం



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న డాక్టర్ వేణుమాధవ్

డోర్నకల్/ దంతాలపల్లి: గుండెపోటుకు గురైన వారికి సీపీఆర్ చేయడంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని సీహెచ్‌సీ వైద్యాధికారి వేణుమాధవరావు తెలిపారు. గురువారం సీపీఆర్ విధానంపై ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలతో పాటు వైద్య శిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుమాధవరావు మాట్లాడుతూ.. గుండెపోటుగు గురైన వారిని సకాలంలో గుర్తించి, సీపీఆర్ చేస్తే ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. సీపీఆర్ చేసే విధానంపై విద్య విభాగంలోని అన్ని స్థాయిల సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ వైద్యులు సంతోష్, రాంబాబు సీహెచ్‌ఓ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజనం పరిశీలన

మరిపెడ: మరిపెడలోని ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు భూక్యా ప్రవీణ్ నాయక్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందించడంలో సీఎం కేసీఆర్ ఎంతో మేలు చేశారన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

మహబూబాబాద్ అర్బన్: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలల విద్యార్థులతో జిల్లా కేంద్రంలోని క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయవ్యాధి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ విశాల్, అర్బన్ ఆస్పత్రి డాక్టర్ అబ్దుల్ రఫీ, కృష్ణ కాలనీ సబ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ నితిన్, ఆరోగ్య విస్తరణ అధికారి రామకృష్ణ, ఉపాధ్యాయులు, శ్రీవాణి, వసంత, కొమరయ్య, టీబీ కోఆర్డినేటర్ సురేష్, ఆశాలు పద్మ, రేణుక, కల్యాణి, ఉపేంద్ర, చంద్రకళ, జనాని, విజయ, రేణుక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల ప్రజా వైద్యశాల సిబ్బంది గురువారం టీబీ, క్షయ వ్యాధులపై ప్లకార్డులతో ఆస్పత్రి నుంచి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై అంబేడ్కర్ కూడలి వరకు అవగాహన ర్యాలీ చేపట్టి, కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు చైతన్య, స్పందన మాట్లాడుతూ.. 20 రోజులనుంచి తగ్గకుండా దగ్గు, రాత్రి సమయంలో జ్వరం రావడం, బరువు తగ్గటం లాంటి లక్షణాలు కనిపిస్తే ఆస్పత్రిలో సంప్రదించాలని చెప్పారు. వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స నిర్వహించి, తగిన మందులు ఇస్తామన్నారు. సీహెచ్‌ఓ బాలాజీ, సూపర్‌వైజర్లు చలపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.



దంతాలపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

సీఎం వస్తే అరెస్టులు చేస్తారా..?

మహబూబాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా పోలీసులు వామ పక్ష నేతలను అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసమని విపక్షాల నాయకులు పలువురు ప్రశ్నించారు. గురువారం వివిధ పార్టీల నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: పోలీసుల అదుపులో వామపక్ష పార్టీల నేతలు



పోలీసుల అదుపులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



కేసముద్రంలో..



మరిపెడ పీఎస్‌లో..



డోర్నకల్: పోలీస్ స్టేషన్‌లో నాయకులు

అన్ని పంటల రైతులకు పరిహారం ఇవ్వాలి

మహబూబాబాద్: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలను సాగు చేసిన రైతులకు పరిహారం ఇవ్వాలని వైఎస్ ఎంపీపీ ఎల్డీ మల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ నాగభవాణికి వైఎస్ ఎంపీపీ మల్లయ్య వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. రైతులు అప్పులు చేసి పంటలను సాగు చేశారని అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంటకు మాత్రమే సర్వే చేయమని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా వరి, మిరప, పసుపు తదితర వాణిజ్య పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వెంటనే అధికారులు రైతులు సాగు చేసిన అన్ని పంటల నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఎకరానికి 10,000 పరిహారం చెల్లిస్తామని చెప్పడం బాధాకరమన్నారు. మొక్కజొన్నకు రూ.20,000 వరికి రూ.30,000 మిరపకు రూ.50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.



వినతి పత్రం అందజేస్తున్న వైస్ ఎంపీపీ మల్లయ్య

క్రైమ్ కార్నర్..

తమ్ముడిని కత్తితో పొడిచిన అన్న



గాయపడిన నరేష్

కేసముద్రం: ఆస్తి విషయంలో గొడవకు దిగిన తమ్ముడిని, ఓ అన్న కత్తితో పొడిచిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కోరుకొండపల్లిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గాదెగోని బాబు తన ఇంటి ఆవరణలోని చింతచెట్టుకు కాసిన చింతకాయలను దులిపిస్తుండగా, తన చిన్నకుమారుడైన నరేష్ అక్కడికి వచ్చి, ఆస్తివిషయంలో అన్నకే మద్దతు పలుకుతున్నావంటూ తండ్రితో గొడవకు దిగాడు. ఇంతలో అక్కడికి వచ్చిన పెద్దకుమారుడు రమేష్, తండ్రితో ఎందుకు గొడవ పడుతున్నావని తమ్ముడిని మందలించాడు. ఈ క్రమంలో అన్నాదమ్ముల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో ఆగ్రహానికి గురైన అన్న రమేష్ ఇంట్లో ఉన్న కత్తితో తమ్ముడు నరేష్‌పై పొట్టభాగంలో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో నరేష్‌ను 108లో మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుండిచి వరంగల్‌కు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్ : ఆర్థిక ఇబ్బందుల కారణంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురం గ్రామానికి చెందిన కూలీ సపావట్ శంకర్ (26) ఉరి వేసుకుని బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడని రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ గురువారం తెలిపారు. మృతుడికి భార్య లావణ్య, ఎనిమిది నెలల కుమార్తె ఉన్నారన్నారు. లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించామని తెలిపారు.

రైల్లో నుంచి పడి తూర్పుగోదావరి జిల్లావాసి మృతి

కేసముద్రం: ప్రయాణిస్తున్న రైల్లో నుంచి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటన జిల్లాలోని కేసముద్రం- ఇంటికన్నె రైల్వేస్టేషన్‌ల మధ్య గురువారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు మండలం వేములపాలెం గ్రామానికి చెందిన దిడ్డి వెంకటరమణ(33) ఇడ్లీ మొబైల్ టిఫిన్ సెంటర్ వర్కర్‌గా పనిచేస్తుంటాడు. కాగా, లింగంపల్లి నుంచి సామర్లకోటకు వెళ్తున్న గౌతమి ఎక్స్‌ప్రెస్‌లో అతడు ప్రయాణిస్తుండగా, తెల్లవారుజామున ఇంటికన్నె-కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య డౌన్‌లైన్‌లో 418/14 కిలోమీటర్ వద్ద ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో నడుము భాగంలో బలమైన గాయాలు కాగా, క్షతగాత్రున్ని ట్రైన్ స్కాట్ ఆర్‌పీఎఫ్ సిబ్బంది అదే రైల్లో మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలో మృతిచెందాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

డోర్నకల్: స్థానిక రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తి(55) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే అండర్ బ్రిడ్జి ప్రక్కన ఉదయం నుంచి గుర్తు తెలియని వ్యక్తి పడుకుని ఉన్నాడని, సాయంత్రం వ్యక్తి కదలకపోవడంతో సమీపానికి వెళ్లి చూడగా మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. మృతుడు ఆంధ్రా ప్రాంతానికి చెందినవాడై ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీఆర్ఏ సాయికుమార్ ఫిర్యాదు మేరకు డోర్నకల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గీత కార్మికుడికి గాయాలు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నందమూరినగర్ కాలనీకి చెందిన గీత కార్మికుడు చిర్ర వెంకన్న గురువారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారిపడి గాయాలు అయ్యాయి. గీత వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా మోకు జారి చెట్టు సగం ఎక్కినాక అక్కడి నుంచి జారి కిందపడ్డాడు. ఆయన కాలుకు గాయాలు కాగా తోటి గీత కార్మికులు అతనిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వెంకన్నను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి కార్మికులు కోరారు.

సంక్షిప్త సమాచారం..

నిర్మాణ పనులు ప్రారంభం



కొత్తగూడ: మండలంలోని వేలుబెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు మోకాళ్ల సంతోషారాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. వారి కృషి ఫలితంగానే అత్యధిక విద్యార్థులు కలిగిన పాఠశాలగా గుర్తింపు సంపాదించుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన విదంగా తరగతి గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం 36 లక్షల నిధులు మంజూరీ చేయడం హర్షనీయం అన్నారు. పనులు నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రాజు, ఉపసర్పంచ్ సురేష్, పాఠశాల హెచ్‌ఎం దివ్య పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలోని వార్డులన్నింటిలో మెరుగైన రహదారులుతో పాటు ఇతర వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక నెహ్రూ స్ట్రీట్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో కాల్వపై నూతన కల్వర్టు నిర్మాణ పనులకు గురువారం చైర్మన్ వీరన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ రూ.84 లక్షల ఎఫ్‌డీఆర్ నిధులతో కల్వర్టు నిర్మాణంతో పాటు టంకుతండా మార్గంలో 2500 మీటర్ల రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. రోడ్డులో 1,900 మీటర్లు, బీటీ, 600 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ బసిక అశోక్, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరపాల విద్యాసాగర్, ఆర్.కనకరాజ్, బానోత్ శాంత, రహీం, లంబు, మైనుపాషా తదితరులు పాల్గొన్నారు.

పల్లె రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మరిపెడ రూరల్: పల్లెల్లో రోడ్ల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణిఇద్దయ్య అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుంచి సుమారు రూ.20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. మహబూబాబాద్ 365 జాతీయ రహదారి నుంచి మోహన్‌రావు రైస్ మిల్ వరకు 500 మీటర్ల సీసీ రోడ్డును ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు బుజ్జిబద్దునాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ బోడ రమేష్, మోహన్‌రావు, రాయల రవి, యాదగిరి, బోడ లింగ్యానాయక్ పాల్గొన్నారు.

పనులు ఆపివేయాలి

మహబూబాబాద్ రూరల్ : తమ సమస్యల పరిష్కారంలో భాగంగా ఆన్ లైన్ పనులు నిలిపివేయాలని కోరుతూ జిల్లా వీఓఏలు ఐకేపీ ఏపీఎం తిలక్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆన్లైన్ పనులను నిలిపివేస్తున్నట్లు ఐకేపీ వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, గూడూరు మండల అధ్యక్షురాలు శ్రీలత, జిల్లా బాధ్యులు మౌనిక, సుధాకర్ తెలిపారు.

వాసవి క్లబ్ కపుల్స్ వేడుకలు



మహబూబాబాద్ రూరల్ : వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం రాత్రి నూతన శోభకృత్ నామ సంవత్సర సందర్భంగా పంచాంగ శ్రవణం, ప్రముఖ గాయని, గాయకులచే సంప్రదాయక, ఆధ్యాత్మికత గల ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగో సంవత్సరం నుంచి 12 సంవత్సరాలలోపు చిన్నారులకు సంప్రదాయకరమైన విచిత్ర వేషధారణ పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సీతామాలక్ష్మి దంపతులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ మాలె యోగీశ్వరరావు పాల్గొనగా ప్రముఖ సిద్ధాంతి తాటిపాముల నరసింహమూర్తి పంచాంగ శ్రవణం చేశారు.

ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి

కొత్తగూడ: మండలంలో ప్రతీ ఒక్కరు ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని తహసీల్దార్ చందా నరేష్ సూచించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ ఆమోదిత మీసేవా ఆధార్ సెంటర్‌కు వెళ్లి తమ ఆధార్ కార్డు చూపిస్తే పూర్తి విరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేస్తారని అన్నారు. గ్రామాల వారీగా క్యాంపులు ఏర్పాటు చేసేవిధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీల వారీగా ప్రజలు ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి సాయం

కురవి: మండలంలోని నేరడలో కబడ్డీ జాతీయ క్రీడాకారుడు, దివంగత తుడుం పెంటయ్య కుటుంబానికి తోటి విద్యార్థులు రూ.30వేల ఆర్థికసాయాన్ని అందచేశారు. తుడుం ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేర కు 2000 సంవత్సరం విద్యార్థులు రూ.30వేలను బాధిత కుటుంబానికి గురువారం అందచేశారు. రజియా, పరమేష్, ఉమ, కవిత, ఉపేందర్ పాల్గొన్నారు.

పరామర్శ

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందినవారి కుటుంబాలను గురువారం డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎడ్ల యాదవరెడ్డి, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ స్థానిక నాయకులతో కలసి పరామర్శించారు. మండలంలోని చిన్ననాగారం, ఎర్రబెల్లిగూడెం, కాచికల్, నెల్లికుదురు, నైనాల గ్రామాల్లో బాధిత కుటుంబాలకు మండల అధ్యక్షుడు బైరు అశోక్ గౌడ్‌తో కలసి ఆర్థిక సాయం అందించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, ప్రభాకర్, బాలాజి, యాకయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

దంతాలపల్లి: ఉపాధ్యాయుల బకాయిలు చెలించాలని నేడు మరిపెడ సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండ యాకయ్య, కొమ్మనబోయిన వంశీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ.. మూడు నెలలుగా ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కేసముద్రం: అకాలవర్షాలతో నష్టపోయిన పంటలకు రూ.10వేల పరిహారం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, గురువారం మండలంలోని కల్వల గ్రామంలో మొక్కజొన్న పంటచేనులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, మోడెం రవీందర్‌గౌడ్, నరేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.